


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

30 ఆదివారం ఆగస్టు 2026 పేజీలు: 3


## అంబాల గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

### గ్రామ సర్పంచ్ జక్కుల రాణిమ్మ యాదయ్య యాదవ్




**భువనగిరి -ఆగస్టు 29 (సత్యనిష్ట)**

అంబాల గ్రామ అభివృద్ధికి అన్ని రకాల కృషి చేస్తున్నానని గ్రామ సర్పంచ్ జక్కుల రాణమ్మ యాదయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ఉందని అన్నారు. తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని అన్నారు. తమ గ్రామానికి 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఇంకా కొంతమంది ఇల్లు లేని వారు ఉన్నారని అన్నారు . వారందరికీ కూడా ఇళ్లు మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తామన్నారు.

## కోదాడలో సాగుతోంది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా?:

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆగ్రహం



- **పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ కేసులు**
- **30 ఏళ్లుగా జీవనాధారమైన ఒంటరి మహిళ డబ్బా తొలగింపుపై తీవ్ర నిరసన**
- **పోలీసుల పక్షపాత వైఖరి, దాష్టీకాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2వ తేదీన పోలీస్ స్టేషన్ ఎదుట మహాధర్నాకు పిలుపు**
- **మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ – ఆగస్టు 29 (సత్యనిష్ట)

కోదాడ నియోజక వర్గం లో చట్ట బద్ధమైన పాలన లేకుండా పోయిందని, అమాయకుల పై దౌర్జన్యాలు చేస్తూ ఆటవిక రాజ్యం, పోలీసు రాజ్యం నడుపు తున్నారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి బాధితురాలు గంధం కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఆయన మీడియా తో మాట్లాడు తూ పోలీసు అధికారుల తీరు ను, అధికార పక్ష, కక్ష సాధింపు చర్యల ను తీవ్రంగా ఎండ గట్టారు. వాట్సాప్ గ్రూపు లలో ఫార్వర్డ్ మెసేజ్‌లు పెట్టారనే చిన్న కారణం తో హైదరాబాద్ లో ఉన్న ఉపేందర్ అనే వ్యక్తి ని ఏదో దేశ ద్రోహి తరహా లో కోదాడ పోలీసులు బలగాల తో వెళ్లి పట్టు కొచ్చి, అర్ధరాత్రి వరకు విచారణ పేరిట మానసిక క్షోభ కు గురి చేశారని ఆరోపించారు. న్యాయ వాదులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ కల్పించు కునేంత వరకు అక్రమంగా నిర్బంధించా రని మండి పడ్డారు. ఉపేందర్ కు సోదరి అయి నందుకే కక్ష గట్టి, కోదాడ బొడ్రాయి సెంటర్ లో గత 30 ఏళ్ల గా పాన్ డబ్బా నడుపు కుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కనకమ్మ అనే ఒంటరి మహిళ డబ్బా ను తెల్లవారు జామున అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గ మని పేర్కొన్నారు. రాఖీ పండుగ వేళ న్యాయం కోసం నిరసన తెలిపిన మహిళలు, కుటుంబ సభ్యులపై సీఐ శివశంకర్ నేతృత్వంలో పోలీసులు గూండాల మాదిరిగా వ్యవహరించి దాష్టీకం ప్రదర్శించా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ బాధ్యత లు చేపట్టిన తర్వాతే పట్టణంలో గంజాయి, దందాలు, అక్రమాలు విపరీతంగా పెరిగి పోయాయని ఆరోపించారు. పట్టు బడ్డ క్వింటాన్నర గంజాయి ని మాయం చేసి అమ్ము కున్నా, బర్రెల దొంగల నుంచి లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నా పోలీసు ఉన్నతాధి కారులు పట్టించు కోక పోవడం దారుణ మన్నారు. గతంలో తన ప్రెస్ మీట్‌పై ఒక సీఐ హోదాలో ఉండి అసభ్య కరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి నప్పుడు, ఆధారాల తో డీజీపీ, ఎస్పీ, డీఐజీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా ఏడాదిన్నరగా ఎలాంటి చర్యలు తీసు కోలేదని గుర్తు చేశారు. జాతీయ రహదారి పై గంటల తర బడి ట్రాఫిక్ జామ్ జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోతే స్పందించని పోలీసులు, సామాన్యు ల పొట్ట కొట్ట డానికి మాత్రం ఉత్సాహం చూపు తున్నారని విమర్శించారు. గతం లో రాజకీయ ఇబ్బందులు పెట్టేందు కు దళిత బిడ్డ కర్ల రాజేష్ ను ఎలా పొట్టన బెట్టుకున్నారో గుర్తు చేస్తూ, ఇప్పుడు అదే రీతిలో ఉపేందర్ కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసి రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని హెచ్చరించారు. సామాన్య ప్రజల పొట్ట కొట్టే దౌర్జన్యాలు ఆపాలని, బాధిత మహిళ కుటుంబా నికి తక్షణమే పూర్తి న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. పోలీసుల ఏక పక్ష వైఖరికి, అక్రమ కేసుల కు నిరసన గా సెప్టెంబర్ 2వ తేదీన సహచర, ప్రజాస్వామిక పక్షాల ను కలుపు కుని కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించ నున్నట్లు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. చట్టం ప్రకారం న్యాయ పోరాటం చేయడం తో పాటు ప్రజా క్షేత్రంలో నూ బాధితుల పక్షాన పోరాడు తామని స్పష్టం చేశారు.

## సక్కుబాయి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నలగొండ-ఆగస్టు 29( సత్య నిష్ట):** నల్గొండ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త జగిని వెంకన్న గారి తల్లీ గారు శ్రీమతి జగిని సక్కు బాయి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జగిని వెంకన్నకి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, జగిని సక్కు బాయి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.


## జగిని సక్కుబాయి మృతిపట్ల ప్రముఖుల ప్రగాఢ సంతాపం



**నల్గొండ- ఆగస్టు 29 ( సత్య నిష్ఠ):** నల్గొండ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త జగిని కుశలయ్య గారి సతీమణి, జగిని వెంకన్న తల్లి జగిని సక్కుబాయి మృతి పట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జగిని సక్కుబాయి మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే. ఆదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మేడం ప్రభాకర్ తదితరులు జగిని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగిని సక్కుబాయి మృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి తమ సంపూర్ణ అండగా ఉంటామని పేర్కొన్నారు. జగిని వెంకన్నతో పాటు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## యు.జి.సి.-నెట్ ఫలితాల్లో నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థుల ఘన విజయం





నల్లగొండ-ఆగస్టు 29 (సత్య నిష్ఠ ) శనివారం విడుదలైన యు.జి.సి.-నెట్‌పరీక్ష ఫలితాల్లో నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని నమోదు చేశారు. ఫోరమ్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఎకనామిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హతతో పాటు పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించడం పట్ల ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర శ్రమ, పట్టుదల, లక్ష్యసాధన పట్ల ఉన్న అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. అలాగే నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ ద్వారా అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, క్రమబద్ధమైన పరీక్షా ప్రణాళిక, నిరంతర మార్గదర్శకత్వం కూడా ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు.

## 125 రోజుల పనీ, కూలీలకు కల్పించేలా ప్రణాళికలు చేయాలి

- నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్



నడిగూడెం - ఆగస్టు 29 (సత్యనిష్ఠ) వి.బి.జి రాంజి పథకం ద్వారా ఉపాధి కూలీలకు 125 రోజులు పని దినాలను కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్. కోరారు. శనివారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు విబీజిరామ్ జి పథకం పై మొదటి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీల కు పని కల్పించు టకు అధికారులు ముందస్తుగా పనులు గుర్తించా లని సూచించారు. ఈ ఏడాది నుండి ఉపాధి కూలీలు 125 రోజుల పని దినాల ను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీప్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్ టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు గుండు వెంకన్న, షేక్ జలీల్, దున్న అలివేలమ్మ, గుండు శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది, కలగకుండా పోలీసు పనీ

- కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



కోదాడ - ఆగస్టు 29 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణంలోని 32వ వార్డు, యాదవ బజార్ టర్నింగ్ వద్ద మున్సిపాలిటీకి చెందిన స్థలంలో డబ్బా కొట్టు ఏర్పాటు చేసి, పాన్ షాపు నిర్వహిస్తున్న విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. సదరు డబ్బా కొట్టును గద్దం కనక మహాలక్ష్మి, భర్త శ్రీనివాస్, యాదవ కులం, బంజార కాలనీ, కోదాడ టౌన్ వారు గత సుమారు 20 సంవత్సరా లుగా వినియో గిస్తున్నట్లు, అందులో పాన్ షాపు ను ఏర్పాటు చేసి, ఓబెన బోయిన వీరయ్య కు అద్దెకు ఇచ్చినట్లు సమాచారం ఉంది. సదరు పాన్ షాపు రహదారికి అడ్డుగా ఉండటంతో ప్రజలు మరియు వాహనాల రాక పోకల కు, ముఖ్యంగా ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగు తున్న నేపథ్యం లో మున్సిపల్ అధికారులు గత కొంత కాలంగా సంబంధిత వ్యక్తు లకు షాపు ను తొలగించు కోవాలని సూచిస్తూ వచ్చారు. రహదారి కి అడ్డుగా ఉన్న నిర్మాణాలు, షాపు లను తొలగించే ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మున్సిపల్ అధికారులు సదరు డబ్బా కొట్టు ను తొల గించేందుకు చర్యలు చేపట్టారు. తేదీ 27-08-2026 సాయంత్రం సుమారు 05:30 గంటలకు మున్సిపల్ అధికారులు సదరు షాపు ను తొలగించ డానికి ప్రయత్నించగా, గద్దం కనక మహాలక్ష్మి మరియు ఆమె బంధువులు మున్సిపల్ సిబ్బంది తో వాగ్వాదాని కి దిగారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సంబంధిత వ్యక్తు లకు షాపు ను తొలగించు కోవాలని సూచించి అక్కడి నుండి వెళ్లిపోయారు. తేదీ 28-08-2026 తెల్లవారు జామున మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది అక్కడి కి చేరుకుని సదరు షాపు, డబ్బా కొట్టు ను తొలగించారు. సదరు షాపును తొలగించడం పూర్తిగా మున్సిపల్ అధికారుల పరిధిలో చేపట్టిన చర్య కాగా, పోలీసు లకు షాపు తొలగింపు తో ఎటు వంటి సంబంధం లేదు. పోలీసుల పాత్ర ప్రజల కు ఇబ్బంది కలగ కుండా శాంతి భద్రతల ను పరి రక్షించడం మరియు అవసర మైనప్పుడు ట్రాఫిక్ ను క్రమ బద్ధీకరించడం మాత్రమే. యాదవ బజార్ రహదారి పై నిరసన షాపు తొలగింపు అనంతరం గద్దం కనక మహాలక్ష్మి తన బంధువు లతో పాటు మాదాల ఉపేందర్ యాదవ్ మరియు తదితరు లతో కలిసి యాదవ బజార్ కు వెళ్లే ప్రధాన రహదారి పై రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తేదీ 28-08-2026 న ఉదయం సుమారు 09:00 గంటల నుండి 10:30 గంటల వరకు ప్రధాన రహదారి పై బైఠా యించడం తో వాహనాల రాక పోకల కు అంతరాయం ఏర్పడింది.

అదే రోజు రక్షా బంధన్ పండుగ కావడం తో కోదాడ పట్టణం లో ప్రజలు, వాహనాల రాక పోకలు అధికంగా ఉన్నాయి. రహదారి పై నిరసన కారణంగా వాహన దారులు, పాద చారులు, సమీపం లోని వ్యాపారులు మరియు సాధారణ ప్రజల కు అసౌకర్యం ఏర్పడింది. అక్కడి ప్రజలు మరియు వాహన దారులు ట్రాఫిక్ ను క్లియర్ చేసి సాధారణ రాక పోకలకు అవకాశం కల్పించా లని పోలీసు లను పలుమార్లు కోరారు. ప్రజల కు మరింత అసౌకర్యం కలగ కుండా ఉండేందు కు పోలీసు లు, ట్రాఫిక్ ను మసీదు కాంప్లెక్స్ మరియు రంగా థియేటర్ వైపు మళ్లించి రాక పోకల ను క్రమ బద్ధీకరించారు. అదే సమయంలో రోడ్డు పై బైఠా యించిన వారికి పోలీసులు పలు మార్లు శాంతి యుతంగా రహదారి ఖాళీ చేసి, ప్రజల రాక పోకలకు సహకరించా లని సూచించారు. అయినప్పటి కీ బైఠాయింపు కొన సాగడంతో, ప్రజల భద్రత, వాహనాల సాఫీ రాక పోకలు మరియు శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని అక్కడ ఉన్న కొంత మంది వ్యక్తుల ను పోలీస్ స్టేషన్ కు తరలించి తదుపరి చట్ట పరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

కోదాడ టౌన్ సీఐపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు..

ఈ సంఘటనకు సంబంధించి కోదాడ టౌన్ సీఐ నిరసన కారుల పై చేయి చేసు కున్నారని, దౌర్జన్యంగా వ్యవ హరించారని సోషల్ మీడియా లో ప్రచారం జరుగు తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. విధి నిర్వహణ లో భాగంగా పోలీసు లు రహదారి పై బైఠా యించిన వ్యక్తు లను పలు మార్లు శాంతి యుతంగా తప్పు కోవాలని, ట్రాఫిక్ కు మరియు సాధారణ ప్రజల కు ఇబ్బంది కలగ కుండా సహకరించా లని సూచించారు. నిరసన కొన సాగుతున్న నేపథ్యంలో ప్రజల రాక పోకల ను పున రుద్ధరించడం మరియు శాంతి భద్రతలను పరి రక్షించడం కోసం మాత్రమే పోలీసులు జోక్యం చేసు కున్నారు. కోదాడ టౌన్ సీఐ గానీ, ఇతర పోలీసు అధికారులు గానీ నిరసన కారులపై ఉద్దేశపూర్వ కంగా దాడి చేయడం లేదా చేయి చేసు కోవడం జరగ లేదు. పోలీసులు చేయి చేసు కున్నారనే ఆరోపణలు నిరాధార మైనవి. అలాగే, డబ్బా కొట్టు తొలగింపు లో పోలీసు లే ప్రత్యక్షంగా పాల్గొని తొల గించారనే ప్రచారం కూడా వాస్తవం కాదు. డబ్బా కొట్టు తొలగింపు మున్సిపల్ అధికారుల ఆధ్వర్యం లో జరిగిన చర్య. పోలీసులు కేవలం శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ నిర్వహణ కు సంబంధించిన విధులు మాత్రమే నిర్వర్తించారు. Cr.No.434/2026కు సంబంధించిన అంశం ఇదిలా ఉండగా, కోదాడ పట్టణాని కి చెందిన మాదాల ఉపేందర్ యాదవ్ సోషల్ మీడియా ద్వారా చేసిన అభ్యంతర కర మైన వ్యాఖ్యల కు సంబంధించి పాశం శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఐత్.చీశ్.434/2026 ఖ/ం 353(1)(ఎ), 353(1)(ఎ), 353(2), 352, 356, 61(2) దీఛా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగు తోంది. ఈ కేసు దర్యాప్తు లో భాగంగా మాదాల ఉపేందర్ యాదవ్ కు తేదీ 27-08-2026 న నోటీసు జారీ చేసి, సోషల్ మీడియా పోస్టుకు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలు మరియు వివరణ ను తేదీ 28-08-2026 న సమర్పించా లని కోరడం జరిగింది. ఇట్టి దర్యాప్తు కు సహకరించ కుండా ఉండి ఈ రోజు ఆయన తన బంధువు లు మరియు ఇతరుల తో కలిసి యాదవ బజార్ ప్రధాన రహదారి పై ధర్నా చేస్తూ ప్రజలు మరియు వాహనాల రాక పోకల కు అంత రాయం కలిగే విధంగా రోడ్డు పై బైఠాయించారు. పోలీసులు పలుమార్లు రహదారి ఖాళీ చేసి ప్రజల కు ఇబ్బంది కలగ కుండా సహకరించాల ని సూచించి నప్పటికీ నిరసన కొన సాగడంతో, పరిస్థితి ని అదుపు లోకి తీసుకుని ట్రాఫిక్ ను పున రుద్ధరించేందుకు చట్ట పరమైన చర్యలు చేపట్టడం జరిగింది. ఈ చర్యలు ఎటు వంటి రాజకీయ కక్ష, వ్యక్తి గత ద్వేషం, వ్యక్తి గత ప్రయోజనం లేదా ఇతర దురుద్దేశం తో చేపట్టినవి కావు. కేసు దర్యాప్తు ఒక అంశం కాగా, ప్రజా రహదారి పై ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించడం మరో అంశం. ఇరు విషయాల్లోనూ పోలీసులు చట్ట ప్రకారం, నిష్పాక్షికంగా వ్యవ హరిస్తున్నారు. ప్రజల కు పోలీసుల విజ్ఞప్తి, కోదాడ పట్టణ ప్రజలు ఎటు వంటి భయాందోళన లకు గురి కావాల్సిన అవసరం లేదు. ప్రజల భద్రత, ప్రజా రహదారు లపై సాఫీగా రాక పోకలు, శాంతి భద్రతల పరిరక్షణ కు కోదాడ సబ్ డివిజన్ పోలీసులు నిరంతరం కట్టు బడి ఉన్నారు.

# వృద్ధాప్యంలో కన్నవారే భారమా?.. రేపు మనమూ అంతేనా!



**నల్గొండ -ఆగస్టు 29 (సత్య నిష్ఠ )**
తల్లి నవమాసాలు మోసి, పురిటి నొప్పులు భరించి, రక్తం పంచి జన్మనిచ్చింది. తండ్రి తన రెక్కల కష్టాన్ని ధారపోసి బిడ్డ భవిష్యత్తుకు బాట వేశాడు. పడిపోతుంటే చేయి పట్టి నడక నేర్పారు. ఈ సమాజంలో మంచి పౌరుడిగా ఎదగాలని విద్యాబుద్ధులు నేర్పించారు. ఆ చిట్టి కాళ్లతో గుండెలపై తన్నినా చిరునవ్వుతో గుండెలకు హత్తుకున్నారు. ఊపిరి బిగపట్టి భుజాలపై ఎక్కించుకుని ఆకాశాన్ని చూపించి, ఆ స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. గోరుముద్దలు తినిపించారు. తమ కష్టసుఖాలను త్యాగం చేసి, ఆర్థిక ఇబ్బందులు భరించి పిల్లల భవిష్యత్తుకు రెక్కలు తొడిగారు. అలాంటి కన్నవారే వృద్ధాప్యంలో భారమవుతున్నారనే ఆరోపణలు నేడు విస్తృతంగా వినిపిస్తున్నాయి.

ఇది అందరి పిల్లలకూ వర్తించే మాట కాదు. తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకునే సంతానమూ ఉంది. విదేశాల్లో ఉన్నా కన్నవారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, వీలైనప్పుడల్లా వారితో గడిపే కుమారులు, కుమార్తెలు ఎందరో ఉన్నారు. కానీ కొందరు సంతానం చూపుతున్న నిర్లక్ష్యం మొత్తం సమాజానికే మాయని మచ్చగా మారుతోంది.

డబ్బు, డాలర్ల మోజులో పడి ఆత్మీయతలను, అనురాగాలను కొందరు పక్కన పెడుతున్నారనే విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి. విదేశాలకు వెళ్లిన కొందరు పిల్లలు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, వృద్ధాశ్రమాల్లో చేర్పించి నెలనెలా కొంత డబ్బు పంపి బాధ్యత తీరిపోయిందనుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డబ్బు పంపితే బాధ్యత తీరిపోతుందా? వారి ఒంటరితనాన్ని ధనం పూడ్చగలదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఇటీవల హర్యానాలో అనాథాశ్రమంలో కన్నుమూసిన ఓ తండ్రికి, విదేశాల్లో ఉన్న కుమార్తె వీడియో కాల్ ద్వారానే అంత్యక్రియలు నిర్వహించుకుని, "ఇంకెంతసేపు?" అని అన్నట్లు వచ్చిన వార్త సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆఖరి క్షణంలో కన్నతండ్రి చేయి పట్టుకునే ఆప్యాయతను ఏ వీడియో కాల్ ఇవ్వగలదు? చివరి చూపునకు కూడా రాలేని ఈ సంపాదన దేనికి? అనే ప్రశ్నలు వినిపించాయి.

అయితే ఇది విదేశాలకు వెళ్లిన వారికే పరిమితమైన సమస్య కాదు. మన పక్కింట్లో.. మన ఊరిలో.. మన కళ్ల ముందే ఇలాంటి ఘటనలు కనిపిస్తున్నాయి. ఆస్తుల కోసం, డబ్బు కోసం తల్లిదండ్రులను వేధించడం, ఇంట్లో ఒక మూలన పడేయడం, యోగక్షేమాలు పట్టించుకోకపోవడం, కొన్నిచోట్ల చిత్రహింసలకు గురిచేయడం, కొట్టడం వంటి ఘటనలు కలచివేస్తున్నాయి. "ఇప్పుడు వీరిని వదిలించుకుంటే బాగుండు" అనే స్థాయికి కొన్ని బంధాలు దిగజారడం కుటుంబ విలువల పతనానికి అద్దం పడుతోంది.

పిల్లల చదువుల కోసం ఆస్తులు అమ్మేసిన తల్లిదండ్రులు.. నేడు మందుల కోసం చేయి చాచాల్సిన దుస్థితిలో ఉన్నారని వృద్ధాశ్రమాల్లో పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. భుజాలపై మోసి లోకాన్ని చూపించిన తండ్రిని వృద్ధాప్యంలో ఒక మూలకు నెట్టేసిన ఘటనలు మానవత్వానికే మచ్చ. ఆస్తులు రాసివ్వాలని ఒత్తిడి చేయడం.. రాసుకున్న తర్వాత పట్టించుకోకపోవడం మరింత విషాదం.

వివాహం తర్వాత కొందరిలో తల్లిదండ్రుల పట్ల వైఖరి మారుతోందనే విమర్శలూ ఉన్నాయి. "నా తల్లిదండ్రులు కావాలి.. మీ తల్లిదండ్రులు వద్దు" అనే ధోరణి బంధాలను బలహీనపరుస్తోంది. భార్యాభర్తలు ఇరువైపుల తల్లిదండ్రులను సమానంగా గౌరవిస్తేనే కుటుంబంలో ఆప్యాయత, అనురాగాలు నిలుస్తాయి. ఉమ్మడి కుటుంబాల్లో కలిసిమెలిసి జీవించే సంస్కృతి బలపడితే తరాల మధ్య అనుబంధం మరింత గాఢమవుతుంది.

వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు కావాల్సింది కోట్ల రూపాయలు కాదు.. ఒక ఆప్యాయమైన పలకరింపు, అనారోగ్యంలో తోడు, అవసరమైనప్పుడు ఓ చేయూత. డబ్బు పంపడం అవసరమే అయినా, ధనంతో ఒంటరితనాన్ని పూడ్చలేం. సంపాదనను మళ్లీ సంపాదించవచ్చు.. కానీ కన్నవారితో గడపాల్సిన సమయాన్ని తిరిగి కొనలేం.

మరో విషయం మరువకూడదు. మనం ఈ రోజు తల్లిదండ్రుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నామో మన పిల్లలు గమనిస్తూనే ఉంటారు. మనం చూపిన బాటలోనే రేపు వారు నడిచే అవకాశం ఉంది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తూ పిల్లలకు విలువలు చెప్పడం ఎంతవరకు సమంజసం? నేడు మనం కన్నవారికి చూపుతున్న ప్రవర్తనే రేపు మనకు ఎదురయ్యే పరిస్థితులకు బాట వేయకూడదు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారి విషయంలో చట్టాలను సమర్థంగా అమలు చేయాలి. వృద్ధుల సంరక్షణకు ప్రభుత్వ వ్యవస్థలు మరింత బలోపేతం కావాలి. అయితే చట్టం భయపెట్టగలదు.. బంధాలను నిలబెట్టేది మాత్రం మానవత్వమే. "మాయమై పోతున్నడమ్మా.. మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు ..మానవత్వం ఉన్నవాడు అన్న కవి ఆవేదన నిజం కాకూడదంటే మార్పు ప్రతి ఇంటి నుంచే మొదలవ్వాలి. వృద్ధాశ్రమాలు దిక్కులేని వారికి ఆశ్రయం కావాలి తప్ప.. కన్నబిడ్డలు ఉన్నవారు తల్లిదండ్రులను వదిలించుకునే మార్గం కాకూడదు.

చిన్ననాడు చిట్టి కాళ్ల తన్నులను గుండెలపై మోసిన కన్నవారు.. వృద్ధాప్యంలో ఆసరా కోసం అల్లాడకూడదు. జీవిత కడవరకు వారికి తోడుగా నిలబడాలి. అండగా ఉండాలి. ఆదరించాలి. ప్రేమానురాగాలు పంచాలి. వీలైనంతవరకు ఉమ్మడి కుటుంబాల్లో కలిసిమెలిసి జీవించాలి. అప్పుడే మన జన్మకు సార్థకత చేకూరుతుంది.

డాలర్లతో భవంతులు కట్టొచ్చు.. ఆస్తులు కూడబెట్టొచ్చు.. కానీ తల్లిదండ్రుల మమకారాన్ని కొనలేం. కన్నవారిని గౌరవించడం ఉపకారం కాదు.. మన ఉనికికి కారణమైన వారి పట్ల తీర్చుకోవాల్సిన కనీస ఋణం.

కన్నవారే భారమైతే.. నీకు పుట్టుకెక్కడిది?
తల్లిదండ్రులే అనాథలైతే.. మనిషితనం ఎక్కడిది?

– రచయిత గడగోజు రవీంద్ర చారి..



## ఆగస్టు 31న నల్లగొండ నగరపాలక సంస్థ సాధారణ సమావేశం

- **నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



**నల్లగొండ-ఆగస్టు 29( మనం న్యూస్)**
నల్లగొండ నగరపాలక సంస్థ సాధారణ సమావేశం ఈ నెల 31వ తేదీ (సోమవారం) ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు మేయర్ డాక్టర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సమావేశానికి సంబంధిత కార్పొరేటర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరై, నగరాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## అరుదైన O నెగిటివ్ రక్త కణాల దానంతో ప్రాణం నిలిపిన దుర్గానగర్ వాసి

**చొరవ తీసుకున్నా మొహమ్మద్ పర్వేజ్**

**మిర్యాలగూడ-ఆగస్టు 29( సత్యనిష్ఠ)**
నిడమనూరు గ్రామానికి చెందిన మా సంస్థ సభ్యులు అనుముల నవీన్ కి రక్త కణాలు (ప్లేటిలెట్స్ ) 20 వేలకు పడిపోయా యని, అత్యవసరంగా రక్త కణాలు ఎక్కించాలని సమాచారం అందగానే, మా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ పర్వేజ్ హుస్సేన్ కి ఫోన్ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన పర్వేజ్ వెంకటాద్రిపా లెం గ్రామం, దుర్గానగర్ కు చెందిన రక్తదాత అన్వర్ బాబా కి ఫోన్ చేయగా, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా రాత్రి సమయంలోనే హాస్పిటల్ కి వెళ్లి ఎంతో అరుదైన ఆ– నెగిటివ్ రక్త కణాలను దానం చేయడం జరిగింది. రక్తదాత అన్వర్ బాబా కి ఫాతిమా సొసైటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు పర్వేజ్.



ఈ సందర్భంగా పర్వేజ్ మాట్లాడుతూ భగవంతుడు ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం మీకు ఇచ్చినప్పుడు దయచేసి ఆ అవకాశాన్ని వదులుకోకండి. కచ్చితంగా రక్తదానం చేయండి. ప్రస్తుతం డెంగ్యూ సీజన్ నడుస్తుంది. చాలా మందికి రక్త కణాలు విపరీతంగా పడిపోతున్నాయి. దయచేసి ఆరోగ్యంగా ఉన్న యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలి. ఎన్ని కోట్లు పెట్టినా, ఏ ఫ్యాక్టరీలోనూ, ఏ కంపెనీలోనూ రక్తాన్ని తయారు చేయలేరు. రక్తాన్ని ఒక మనిషి మాత్రమే ఇంకో మనిషికి ఇవ్వగలడు. అందుకే రక్తదాతలు దేవుడితో సమానం. రక్తం లేకపోతే ఎంత పెద్ద డాక్టరైనా, ఎంత పెద్ద హాస్పిటల్ అయినా ప్రాణాలను నిలబెట్టలేదు. రక్తం అవసరం వచ్చినప్పుడు మొదట వారి కుటుంబ సభ్యులే ముందుకు రావాలి. బ్లడ్ మ్యాచ్ కానప్పుడు మాత్రమే బయట వారిని ఆశ్రయించాలి. పాత దాతలే మళ్ళీ మళ్ళీ ఇస్తున్నారు, కొత్త వారు ముందుకు రాకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరుతున్నాము.

గమనిక: మా సంస్థ రక్తదానం కోసం ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోదు, ఏ రక్తదాతకు కూడా డబ్బులు ఇప్పించదు. రక్తదానం అనేది వ్యాపారం కాదు, అది సేవ. రక్తదానం చేయదలచిన వారు సంప్రదించండి.